2026 జూలై 10, శుక్రవారం

శుక్ష పక్షం, ఆషాడం



# తపస్వి - క్రీడా/సినిమా



తెలుగు దినపత్రిక

టీ మీడియా అనుబంధం

సంపుటి: 11 | సంచిక: 192 | పేజీలు: 04 | వెల: ₹5

## ఫిఫా అధ్యక్షుడు చెప్పినా మేము వినం..
## రిఫరీల నిబద్ధతను శంకించడం పొరపాటే..!




ఫిఫా వరల్డ్‌కప్‌లో మ్యాచ్ రిఫరీల నిబద్ధతపై, పనితీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈజిప్ట్, అర్జెంటీనా 16వ రౌండ్ మ్యాచ్ అనంతరం రిఫరీ ఫ్రాంకోయిస్ లెటెక్షియర్ తప్పుడు నిర్ణయాలను ఎత్తిచూపుతూ ఈజిప్ట్‌ను దోచుకున్నారని, మ్యాచ్ ఫిక్సింగ్ జరిగిందని పలువురు కామెంట్లు చేశారు. మెస్సీ కోసం మాకు అన్యాయం చేశారని ఆఫ్రికా జట్టు ఆరోపణలు చేసింది. ఈ వివాదంపై ఫిఫా రిఫరీల అధికారి పియర్లీగి కోల్లిన స్పందిస్తూ.. అవన్నీ కట్టుకథలని కొట్టిపారేశాడు. తాము ఎవరికీ లొంగిపోమని, ఎవరూ తమను ప్రభావితం చేయలేరని కోల్లిన స్పష్టం చేశాడు.

## నేస్తమా ఇక సెలవు..
## అఫ్ఘనిస్తాన్ మాజీ క్రికెటర్‌కు కన్నీటి వీడ్కోలు

అఫ్ఘనిస్తాన్ మాజీ క్రికెటర్ షపూర్ జద్రాన్ అంత్యక్రియలు ముగిశాయి. చిన్నవయసులోనే కున్నుమూసిన అతడికి అఫ్ఘాన్ క్రికెటర్లు, అభిమానులు కన్నీటి వీడ్కోలు పలికారు. మాజీ కెప్టెన్లు రషీద్ ఖాన్, మొహమ్మద్ నబిలు కన్నీళ్లను దిగమింగుతూ అతడి శవపేటికను మోశారు. చరిత్రాత్మకమైన ఈద్గా మసీదులో ప్రార్థనల అనంతరం.. కాబూల్‌లో జద్రాన్ అంత్యక్రియలు పూర్తి చేశారు.



## లార్డ్స్‌లో భారత క్రికెటర్ల ఫోటోషూట్..

ప్రతిష్టాత్మక లార్డ్స్ మైదానంలో భారత మహిళల జట్టు ఏకైక టెస్టుకు సమాయత్తమవుతోంది. 150 ఏళ్ల చరిత్ర కలిగిన లార్డ్స్ లో జరుగుతున్న మొట్టమొదటి మహిళల టెస్టు కావడంతో ఈ మ్యాచ్ ఎనలేని ప్రధాన్యం సంతరించుకుంది. అతిథ్య ఇంగ్లండ్‌తో అమీతుమీకి ముందు టీమిండియా క్రికెటర్లు ఫోటోషూట్‌లో సందడి చేశారు. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, వైస్ కెప్టెన్ స్మృతి మంధాన, జెమిమా రోడ్రిగ్స్‌లు బ్యాటుతో పోజివ్వగా.. పేసర్ రేణుకా సింగ్ ఠాకూర్ బంతితో కెమేరాకు స్టిల్ ఇచ్చింది.




## ఓపెనర్‌గా వచ్చి 50 ఓవర్లు..
## తొమ్మిదో బ్యాటర్‌గా బెన్ కరన్ రికార్డు

అంతర్జాతీయ క్రికెట్లో జింబాబ్వే ఆటగాడు బెన్ కరన్ అరుదైన రికార్డు పట్టేశాడు. ఓపెనర్‌గా వచ్చి యాభై ఓవర్లు ఆడిన తొమ్మిదో ఆటగాడిగా నిలిచాడు. స్వదేశంలో బంగ్లాదేశ్‌తో జరుగుతున్న రెండో వన్డేలో శతకంతో రెచ్చిపోయిన బెన్.. చివరి దాకా క్రీజులో నిలిచాడు. తద్వారా ఈ ఘనత సాధించిన తొమ్మిదో జింబాబ్వే ఓపెనర్‌గా అతడు రికార్డు నెలకొల్పాడు. ఆఫ్రికా దేశం తరపున 'ఫ్లవర్ బ్రదర్స్' ఆండీ ఫ్లవర్, గ్రాంట్ ఫ్లవర్ మొదటగా ఈ ఫీట్ సొంతం చేసుకున్నారు.





బెన్ కరన్ (జింబాబ్వే)

**110*** (50 ఓవర్స్)

vs బంగ్లాదేశ్, 2nd ODI

## రామాయణం థియేట్రికల్ రైట్స్
## రూ. 350 కోట్లు? - భారత సినీ చరిత్రలో అతిపెద్ద డీల్!




డిస్ట్రిబ్యూషన్ రైట్స్
**రూ.350 కోట్లు**

ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న చిత్రాల్లో నితేష్ తివారీ తెరకెక్కిస్తున్న 'రామాయణం' ఒకటి. అయితే ఈ సినిమాకు సంబంధించి ఒక వార్త ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. అత్యధిక ధరకు భారతీయ థియేట్రికల్ హక్కులు అమ్ముడుపోయినట్లు తెలిసింది. ఈ సినిమా డిస్ట్రిబ్యూషన్ రైట్స్ ను ధర్మా ప్రొడక్షన్స్ నిర్మాత కరణ్ జోహార్ రూ. 350 కోట్లకు కొనుగోలు చేశారనే వార్తలు ప్రచారంలో ఉన్నాయి. డిస్ట్రిబ్యూషన్ ప్రక్రియలో భాగంగా నిర్మాత నమిత్ మల్హోత్రా ముంబైలో దాదాపు 30 నిమిషాల ఫుటేజీని కరణ్ జోహార్‌కు చూపించిన తర్వాత ఈ డీల్ కుదిరినట్లు సినివర్గాల సమాచారం. ముందుగా రూ. 500 కోట్లుగా నిర్ణయించి చర్చలు ప్రారంభం కాగా చివరకు రూ. 350 కోట్లకు డీల్ క్లోజ్ అయినట్లు టాక్ నడుస్తోంది.

## అనిల్ రావిపూడి మూవీకి పోటీగా
## రవితేజ మల్టీస్టారర్!



సంక్రాంతి బరిలో నిలిచిన అనిల్ రావిపూడి సినిమాలన్నీ వరుస విజయాలందుకుంటున్నాయి. తక్కువ సమయంలోనే సినిమాలను తీస్తూ, అందరినీ ఎంటర్టైన్ చేసే అతి తక్కువ డైరెక్టర్లలో అనిల్ ఒకరిగా నిలుస్తున్నారు. అనిల్ రావిపూడి సినిమా సంక్రాంతికి వస్తుందనగానే అది తప్పకుండా హిట్ అనే భావనలో ఆడియన్స్‌ను బ్లైండ్ గా ఫిక్స్ చేస్తున్నారు. అంతలా తన మార్క్ ను చూపిస్తున్న అనిల్ కు ఈసారి ఓ యంగ్ టాలెంటెడ్ డైరెక్టర్ తో అరుదైన పోటీ తప్పేలా లేదు.